బానిస

కోరుకొండ సత్యానంద్



తెల్లవారి చాలాసేపయింది.

రాజారావు నిద్ర లేచాడు.

అరగంటలో తయారై ఆఫీసుకు బయలుదేరాడు.

"ఇంట్లో సరకు లేవీ!.. పాలవాడు కూడా పొద్దున అల్లరి చేశాడు."

"... ..."

"నాన్నా! స్కూలు ఫీజు కట్టడానికి రేపే లాస్ట్ డేట్!"

"... ..."

"నాన్నా! యూనిఫాం చిరిగిపోతోంది. కొత్తది కుట్టిస్తా నన్నావు!"

"... ..."

"నాన్నా! రేపు మాస్టారు మమ్మల్నందరినీ 'జూ'కి తీసుకెళ్తున్నారు. ఎవ్వరూ మానకూడదట. మనిషికి వదేసి రూపాయలు తీసుకురమ్మన్నారు."

రాజారావు జేబులో చేయి పెట్టాడు.

వదహారున్నర. వదహారున్నరే ఉందని రాజారావుకి తెలుసు.

వది రూపాయల కాగితం తీసిచ్చాడు.

గదిలోనుంచి వరండాలోకి అడుగు పెట్టాడు. పాతదై చిట్లిపోయిన పేము కుర్చీలో పెద్ద కూతురు. రాజారావుతో ఏమీ అనలేదు. గుండెల్ని పూర్తిగా కప్పలేని ఓణీని సర్దుకోవడంలో నిమగ్నమైపోయింది.

తన మీద తనకే కోపం

తర్వాత బాధ ... ఆవేదన.

ఎవరి మీదో - ఎందుకో ఆవేశం.

చివర్న విరక్తి!

కోపాన్నాపుకొని - బాధను, ఆవేదనను, ఆవేశాన్ని పెదవి బిగువున అదిమి పెట్టుకుని బయటకు నడిచాడు వడిగా!

** ** **

ఆఫీసు పనిలో నిమగ్నమవ్వలేకపోయాడు రాజారావు.

అనుకోకుండా అప్పటికప్పుడే వర్షం!

జోరుగా హోరుగా రివ్వున గాలి!

అంతలోనే ఓ వార్త - మంచి వార్త ఆఫీసు పోస్టులో!

ఐ.డి.ఏ. పాయింట్ రేటు పెరిగిన కారణంగా ఎరియర్స్ మూడొందల సుమారే వచ్చిందట తనకి. చెక్ ఎన్‌క్యాష్ చేయడానికి వెళ్తూ క్యాషియర్ చెప్పాడు.

మనసులో ఆనందం.

గుండె కొద్దిగా తేలికైన భావన!

కిటికీలోంచి - వర్షం ... తడుస్తున్న రోడ్లు, వాహనాలు, గొడుగులు కనిపిస్తున్నాయి.

మూడొందలు! - ఉదయం కుటుంబ సభ్యులు అడిగినవాటికి సరిపోతాయా?

మూడొందల సుమారే కాబట్టి - అన్నింటికీ కాకపోయినా, కొన్నింటికి సరిపెట్టచ్చు!

లంచవర్లో కేంటీన్‌కు వెళ్లాడు. ఒక టిఫిను, ఒక కాఫీ, ఒక సిగరెట్టు, గుండె నిండా పొగ పీల్చి వదిలాడు.

ఎంతో తృప్తి!

క్యాషియర్ డబ్బు తెచ్చాడు.

బిల్లు మీద అంటించిన రెవెన్యూ స్టాంపు మీద సంతకం పెట్టాడు. చేతికందిన డబ్బుని లెక్కపెట్టుకున్నాడు.

అనుకోకుండా అందిన డబ్బు.

అవసరానికి చేతికందిన డబ్బు!

దాన్తో ఇంట్లో అందరినీ కొద్దిగానైనా మురిపించాలని అనుకున్నాడు.

సాయంత్రం అయిదయింది.

ఆఫీసు నుండి బయటకు వచ్చి బస్టాపులో నిల్చున్నాడు. బస్సు రావడంలేదు. వర్షం పూర్తిగా తగ్గలేదు.

ఇంకా చినుకులు పడుతున్నాయి.

వాతావరణం చల్లగా ఉంది. గాలి రివ్వున వీస్తోంది. చలిగా ఉంది. రాజారావు రెండు చేతుల్నీ ముడుచుకున్నట్లుగా కట్టుకుని అటువైపుకి తిరిగి చూశాడు.

'పింక్ ఎలిఫెంట్'.

** ** **

ఆ ఇంటి ముందు ఆటో ఆగింది.

రాజారావు దిగాలనుకున్నాడు. కానీ దిగలేకపోయాడు. ఆటో డ్రైవరు విసుక్కుంటూ అతన్ని బయటకు లాగాడు.

అంతలో ఆ ఇంట్లో వాళ్లు బయటికి వచ్చారు.

"ఇది...గో! షాలా ... షాలా ... థేంక్సు!"

"అద్సరేగానీ డబ్బులియ్యండి!"

రాజారావు పాంటు జేబుల్లో చేయి పెట్టాడు. చేతికి ఏమీ తగల్లేదు.

చొక్కా జేబులో చేయి పెట్టాడు.

"ఇంద!"

ఆటోవాడు ఆ నోటుని అందుకుని ముఖం చిట్లించాడు.

"ఇంవైకి బేరవాడి వదిస్తావేంటయ్యా!"

రాజారావు ఏదో అనబోయి దబ్బున గుమ్మం దగ్గర వడిపోయాడు.

రాజారావు భార్య లోపలకు వెళ్లింది. వది రూపాయలు తెచ్చి ఆటోవాడికి ఇచ్చింది.

ఆటో స్టార్టయింది.

రాజారావు లోపలకు తీసుకువెళ్లబడి, మంచం మీద వడుకోబెట్టబడ్డాడు.

రాజారావు నిద్ర పోలేదు. ఏదేదో మాట్లాడుకుంటున్నాడు.

"అమ్మా! వర్షం కదా! మా పిక్‌నిక్ వచ్చే శనివారం నాటికి మార్చారు. వచ్చే శుక్రవారం ఇవ్వాలిట వది రూపాయలు. మరి నువ్వు తీసుకున్న వది రూపాయలూ అప్పుడిస్తావా?"

రాజారావు భార్య ఏమీ మాట్లాడలేదు.

బయటింకా వర్షం పడుతోంది.

ఆమె కళ్లల్లోనూ! ★